తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 143
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
మంగళవారం, 12-12-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889

JB TV
జయభేరి

## జయభేరి అక్షర తూటా



కార్పొరేషన్ పదవులకు స్వస్తి..
శ్వేత పత్రం జారీ చేయాలని హుకుంజారి..

కీలకమైన శాఖలు సీఎం దగ్గరనే ఉన్నాయి..
ఇవ్వాళ అన్ని శాఖలపై సమీక్ష జరిగాయి..

ఓరి దేవుడా ఎంక్వయిరీ మీద ఎంక్వయిరీలు
వాకబుల మీద వాకబులు

మొత్తానికి ఏదో జరుగుతుంది
కల్వకుంట్ల ఫ్యామిలీకి ఉచ్చు బిగుస్తోంది...

అంతేనా సార్ అంటుంది తెలంగాణ...

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889




2 లో

# అర్టికల్ 370పై సుప్రీం కోర్టు సంచలన తీర్పు

ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీం కోర్టు సంచలన నిర్ణయం వెలువరించింది. కేంద్రం నిర్ణయం పై తమ అభిప్రాయాన్ని ఐదుగురు జడ్జిలు చదువుతున్నారు. ఐదుగురు జడ్జిల్లో ముగ్గురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఆర్టికల్ 370పై కేంద్రం నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. తీర్పును చీఫ్ జస్టీస్ చంద్రచూడ్ చదివి వినిపిస్తున్నారు. భారతదేశంలో కాశ్మీర్ విలీనమై ఉన్నప్పుడు ప్రత్యేక హోదాలేవీ లేవు అని తెలిపింది. కాశ్మీర్ కు ప్రత్యేక సార్వభౌమాధికారం లేదని వివరించింది. రెండు ఉద్దేశాల కోసమే ఆర్టికల్ 370 నాడు ఏర్పటైందని తెలిపింది. అవి కూడా తాత్కాలిక అవసరాలే అని తీర్పులో పేర్కొంది. దేశంలో మిగిలిన రాష్ట్రాలతో జమ్మూ కాశ్మీర్ సమానమని తేల్చింది. కేంద్రం ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం రాజ్యాంగబద్ధమైనదే అని చెప్పింది. నాటి ప్రత్యేక పరిస్థితులు, యుద్ధం కారణంగానే ఆర్టికల్ 370 రూపొందించినట్లు వివరించింది. ఆర్టికల్ రద్దు వెనకాల ఎలాంటి దురుద్దేశం లేదని తేల్చి చెప్పింది.



2 లో

## 50 వేల మంది పిల్లలు




# రైతు బంధు నిధుల విడుదల

◆ రూ. 2 లక్షల మేరకు రుణ మాఫీ పై కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి - సి.ఎం రేవంత్ రెడ్డి

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 11 : రాష్ట్రంలోని రైతులందరికీ రైతు బంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియను నేటి నుండి ప్రారంభించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశించారు. వ్యవసాయ శాఖ పై నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి డా.బీఆర్.అంబేద్కర్ తెలంగాణా సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,

మిగతా 2 లో

# మహిళల ఉచిత ప్రయాణంలో ఇబ్బందులున్నాయా?

## ఈ నెంబర్కు కాల్ చేయండి..



జయభేరి, హైదరాబాద్

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన మహాలక్ష్మిమహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యానికి మంచి స్పందన వస్తోందన్నారు. మహిళల ప్రయాణ ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు అందుబాటులోకి తెచ్చిన ఈ పథకాన్ని.. మహిళలు, బాలికలు, విద్యార్థినులు, థర్డ్ జెండర్లు ఉపయోగించుకోవాలని సూచించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. మహాలక్ష్మీ పేరుతో ఈ పథకాన్ని తీసుకొచ్చారు. ఇదిలా ఉంటే ఈ పథకం అమలుతీరును పరిశీలించేందుకు ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హైదరాబాద్లోని జూబ్లీ బస్ స్టేషన్ (జేబీఎస్)ను సోమవారం సజ్జనర్

మిగతా 2 లో




3 లో

## సింగరేణి ఎన్నికలకు అంతా సిద్ధం

# దేశంలో మరోసారి పెరిగిన కొవిడ్ కేసులు



జయభేరి, న్యూ డిల్లీ, డిసెంబర్ 11

మూడేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ మరోసారి ఆందోళన కలిగిస్తోంది. కొవిడ్ కనుమరుగైపోయిందని అంతా భావిస్తున్న తరుణంలో ఒక్కసారిగా కేసుల పెరుగుదల ఉలిక్కిపడేలా చేస్తోంది. భారత్లో మరోసారి

మిగతా 2 లో



# ఐటీ దాడుల్లో పట్టుబడిన రూ.351 కోట్ల నగదు

జయభేరి, న్యూ డిల్లీ డిసెంబర్ 11

కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహూ ఆయన బంధువులకు చెందిన మద్యం వ్యాపార సంస్థలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు గత కొన్ని రోజులుగా దాడులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ దాడుల్లో లెక్కల్లో చూపని కట్టలు కట్టలు నగదు బయటపడుతోంది. ఇప్పటి వరకూ సుమారు రూ.350 కోట్లకు పైనే స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.మొత్తం పట్టుబడ్డ నగదు

మిగతా 2 లో

# వరుస సమీక్షలు చేస్తున్న సీఎం రేవంత్



జయభేరి, హైదరాబాద్

వరుస రివ్యూలతో సెక్రటేరియట్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి బిజీబిజీగా ఉన్నారు.ఉద్యోగాల భర్తీపై సీఎం రేవంత్ రివ్యూ చేశారు. పూర్తి వివరాలతో రావాలని టీఎస్పీఎస్సీ అధికారులను సీఎం ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు టీఎస్పీఎస్సీ భర్తీ చేసిన ఉద్యోగాల వివరాలు, నోటిఫికేషన్ల వివరాలతోరావాలని సీఎం రేవంత్రెడ్డి ఆదేశించారు.రైతు భరోసా పథకంపైకూడా సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సెక్రటేరియట్లో వ్యవసాయ శాఖ అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అధికారులు హాజరయ్యారు. సచివాలయంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం అధికారులతో.. ఎక్సైజ్ శాఖ అధికారులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ,ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి
jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## అర్టికల్ 370పై సంచలన తీర్పు..

ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీం కోర్టు సంచలన నిర్ణయం వెలువరించింది. కేంద్రం నిర్ణయంపై తమ అభిప్రాయాన్ని ఐదుగురు జడ్డిలు చదువుతున్నారు. ఐదుగురు జడ్జిల్లో ముగ్గురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఆర్టికల్ 370పై కేంద్రం నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. తీర్పును చీఫ్ జస్టీస్ చంద్రచూడ్ చదివి వినిపిస్తున్నారు. భారతదేశంలో కాశ్మీర్ విలీనమై ఉన్నప్పుడు ప్రత్యేక హోదాలేవీ లేవు అని తెలిపింది. కాశ్మీర్ కు ప్రత్యేక సార్వభౌమాధికారం లేదని వివరించింది. రెండు ఉద్దేశాల కోసమే ఆర్టికల్ 370 నాడు ఏర్పటైందని తెలిపింది. అవి కూడా తాత్కాలిక అవసరాలే అని తీర్పులో పేర్కొంది.

దేశంలో మిగిలిన రాష్ట్రాలతో జమ్మూ కాశ్మీర్ సమానమని తేల్చింది. కేంద్రం ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం రాజ్యాంగబద్ధమైనదే అని చెప్పింది. నాటి ప్రత్యేక పరిస్థితులు, యుద్ధం కారణంగానే ఆర్టికల్ 370 రూపొందించినట్లు వివరించింది. ఆర్టికల్ రద్దు వెనకాల ఎలాంటి దురుద్దేశం లేదని తేల్చి చెప్పింది. ఇది తాత్కాలిక ఏర్పాటే తప్ప శాశ్వతం కాదని తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలోని అన్ని హక్కులు జమ్మూ కాశ్మీర్ కు వర్తిస్తాయి.

లడఖ్ ను కేంద్రపాలిత ప్రాంతంగా చేయడానికి అనుమతిస్తున్నామంటూ సీజేఐ తెలిపారు. జమ్మూ కాశ్మీర్ లో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. 2024 సెప్టెంబర్ 30లోపు జమ్మూ కాశ్మీర్, లద్ధాఖ్ లలో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. దీనిపై పిటిషనర్లు వేసిన వాదనలన్నింటినీ తోసి పుచ్చింది ధర్మాసనం. సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. ఇది చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ప్రధాన సుప్రీం కోర్టు న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆగస్టు 5, 2019న పార్లమెంటు తీసుకున్న నిర్ణయాన్ని సరైనదని అంగీకరించింది.

భారతీయులందరూ ఎంతగానో ఆచరించే ఐఖ్యత అనే భావానికి సుప్రీంకోర్టు తీర్పు మరింత బలం చేకూర్చిందని ప్రధాని మోదీ అన్నారు. అంతే కాకుండా, ఈ ప్రాంతాల ప్రజల ఆకాంక్షలను సాకారం చేయడంలో ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఆర్టికల్ 370 కారణంగా కష్టాలను ఎదుర్కొన్న సమాజంలోని అత్యంత బలహీన, అట్టడుగు వర్గాలకు ప్రగతి ప్రయోజనాలు చేరేలా చూడాలనేది ప్రభుత్వ సంకల్పం అని రాసుకొచ్చారు. ఈ నిర్ణయం కేవలం చట్టపరమైన ప్రకటన మాత్రమే కాదని, ఇది ఒక ఆశా కిరణానికి ప్రతీక అని, ఉజ్వల భవిష్యత్తును మార్గాన్ని సుగమం చేస్తుందని దృఢమైన భారతదేశాన్ని నిర్మించాలనే తోర్పడుతుందన్నారు.

### ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమే..

జమ్ముకశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు అంశంపై సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. జమ్ముకశ్మీర్ అంశంలో రాష్ట్రపతి ప్రకటనపై జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా ఆర్టికల్ 370 రద్దుపై కేంద్రం వాదనలను సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. ఆర్టికల్ 370 అనేది తాత్కాలిక నిబంధన మాత్రమే అని, శాశ్వతం కాదని స్పష్టం చేసింది.ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సోమవారం తమ నిర్ణయాన్ని ప్రకటించింది.

రాజ్యాంగబద్ధంగానే ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం జరిగిందని తెలిపింది. రాజ్యాంగంలోని అన్ని అంశాలూ కశ్మీర్కు వర్తిస్తాయని, మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో జమ్ముకశ్మీర్ సమానమే అని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 370 రద్దు వెనుక ఎటువంటి దురుద్దేశం కనిపించడం లేదని ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ మేరకు కేంద్రం నిర్ణయానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది.జమ్ము కశ్మీర్ కు ప్రత్యేక హోదా కల్పించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 ని 2019 ఆగస్టు 5న కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. అనంతరం జమ్ము కశ్మీర్ ను రెండు కేంద్రపాలిత (జమ్ముకశ్మీర్, లడఖ్) ప్రాంతాలుగా ప్రకటించింది.

## రైతు బంధు నిధుల విడుదల

రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శ రామ కృష్ణ రావు, సి.ఎం.ఓ కార్యదర్శి శేషాద్రి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు. దాదాపు మూడు గంటల పాటుజరిగిన ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్రంలో వ్యవసాయ శాఖా, సంబంధిత విభాగాల పనితీరు, రైతు సంక్షేమ కార్యక్రమాల అమలుపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్బంగా సి.ఎం. శ్రీ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు నేటి నుండే రైతు బంధు నిధులను సంబంధిత రైతుల ఖాతాల్లో వేసే ప్రక్రిను ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఏ ఒక్క రైతుకు ఇబ్బంది కలుగకుండా పంట పెట్టుబడి సహాయం అందించాలని అన్నారు.

### రూ. 2 లక్షల రుణ మాఫీపై కార్యాచరణ రూపొందించాలి

తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రం లోని రైతులకు రెండు లక్షల మేరకు రుణ మాఫీ చేసేందుకై తగు కార్యాచరణ ప్రణాలికను రూపొందించాలని ఉన్నతాధికారులను సి.ఎం. ఆదేశించారు.

### ప్రతీ మంగళ, శుక్ర వారాల్లో ప్రజావాణి నిర్వహణ

ప్రస్తుతం జ్యోతి రావు పూలే ప్రజాభవన్ లో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ ను ఇకనుండి ప్రజావాణిగా పిలవాలని సి.ఎం ఆదేశించారు. ఈ ప్రజావాణి ని ఇకనుండి ప్రతీ మంగళ, శుక్ర వారాల్లో రెండు రోజులు ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం వంటి గంట వరకు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ ప్రజావాణికి ఉదయం 10 గంటల లోపు జ్యోతి రావు పూలే ప్రజా భవన్ కు చేరుకున్న వారికి అవకాశం ఇవ్వాలని సూచించారు. వికలాంగులు, మహిళలకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయాలని,ప్రజల సౌకర్యార్థం తీగునీరు, ఇతర సౌకర్యాలను కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ఇబ్బందులున్నాయా ?

తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన 'మహాలక్ష్మిమహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం' అమలు తీరుపై ఆయన క్షేత్ర పరిశీలన చేశారు. జేబీఎస్‌ప్రజ్ఞాపూర్, జేబీఎస్‌జనగామకు వెళ్లే పల్లె వెలుగు బస్సుల్లో, బాన్సువాడకు వెళ్లే ఎక్స్ ప్రెస్ బస్సులో ఉన్న మహిళా ప్రయాణికులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత ప్రయాణ సౌకర్యం తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. జేబీఎస్‌వెంకట్ రెడ్డి నగర్ (రూట్ నంబర్ 18 వీ/జే) సిటీ ఆర్డినరీ బస్సులో మెట్టుగూడ వరకు ప్రయాణించారు. అందులో మహిళా ప్రయాణికులకు జీరో టికెట్ను అందజేశారు.అనంతరం టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన మహాలక్ష్మిమహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యానికి మంచి స్పందన వస్తోందన్నారు.

మహిళల ప్రయాణ ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు అందుబాటులోకి తెచ్చిన ఈ పథకాన్ని.. మహిళలు, బాలికలు, విద్యార్థినులు, థర్డ్ జెండర్లు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ గొప్ప కార్యక్రమంలో టీఎస్‌ఆర్టీసీని భాగస్వామిగా చేసినందుకు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మహిళా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీఎస్‌ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణ స్కీమ్ కు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసి.. వాటిపై 40 వేల మంది సిబ్బందికి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ప్రయాణించే మహిళలందరూ స్థానికతను నిర్ధారించుకునేందుకు తమ ఆధార్ కార్డులను సిబ్బందికి చూపించి.. సంస్థకు సహకరించాలని కోరారు.

ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రవేశ పెట్టగానే రద్దీ పెరిగిందని, అందుకు అనుగుణంగా బస్సులను నడిపేందుకు ప్లాన్ రూపొందించామని చెప్పారు. రద్దీ సమయాల్లో ప్రయాణికులు కొంత సమయనం పాటించి.. సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా చిన్నపాటి పొరపాట్లు జరిగితే ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకురావాలని, 24 గంటలు అందుబాటులో ఉండే సంస్థ కాల్ సెంటర్ నంబర్లైనా 04069440000, 04023450033 ఫోన్ చేసి చెప్పొచ్చన్నారు. వాటిని వెంటనే సరిదిద్దుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## భారత్లో ప్రతి ఏడాది క్యాన్సర్ బారిన పడుతున్న 50 వేల మంది పిల్లలు

◆ ఆందోళనకరంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్వో) నివేదిక

**జయభేరి, న్యూ ఢిల్లీ డిసెంబర్ 11 :**



క్యాన్సర్.. ఈ పేరు వినగానే భయంతో వణికిపోతాం. ఈ క్యాన్సర్ మహమ్మారిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్వో) నివేదికలో ఆందోళనకర విషయాలు వెల్లడయ్యాయి. భారత్లో ప్రతి ఏడాది దాదాపు 50 వేల మంది పిల్లలు క్యాన్సర్ బారిన పడుతున్నారట. అంటే ఈ లెక్కన గంటకు ఆరుగురు, ప్రతి పది నిమిషాలకు ఒకరు చొప్పున క్యాన్సర్కు గురవుతున్నారు.

క్యాన్సర్ బాధిత చిన్నారుల్లో కూడా 43.2 శాతం మంది బ్లడ్ క్యాన్సర్ బాధితులే కావడం గమనార్హం. భారత్లో క్యాన్సర్ బారిన పడిన పిల్లల్లో 70 శాతం మంది వివిధ కారణాలతో సరైన చికిత్స అందక చనిపోతుంటే.. అభివృద్ధి చెందిన దేశమైన అమెరికాలో క్యాన్సర్ బాధిత పిల్లల్లో 80 శాతం బతుకుతున్నారు. డబ్ల్యూహెచ్వో నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్తో బాధపడుతున్న 0 నుంచి 21 ఏండ్ల వయసున్న పిల్లల్లో 20 శాతం మంది భారత్లోనే ఉన్నారు.అభివృద్ధి చెందిన దేశాల్లో 80 శాతం మంది పిల్లలు క్యాన్సర్ను జయిస్తుంటే.. మన దేశంలో ఆ సంఖ్య 30 శాతం కూడా దాటడం లేదు. పెద్దలతో పోలిస్తే క్యాన్సర్ మహమ్మారి నుంచి పిల్లలను కాపాడటం కొంత సులభమని వైద్య నిపుణులు చెబుతున్నా.. మన దేశంలో అందుకు తగిన సంఖ్యలో వైద్యులు, వైద్య సదుపాయాలు లేకపోవడం ఆందోళనకర అంశం.

### పొగాకు సేవించడం వల్లే 33% మందికి..

పెద్దల విషయానికి వస్తే భారత్లో ప్రతి ఏడాది 13 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్(ఐసీఎంఆర్) నివేదిక ప్రకారం ప్రతి 5 ఏండ్లకు క్యాన్సర్ రోగుల సంఖ్య 12 శాతం పెరుగుతున్నది. ఎక్కువ శాతం మంది పొగాకు సేవనం కారణంగా క్యాన్సర్కు గురవుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. మన దేశంలో 33 శాతం మందికి పొగాకు వల్ల క్యాన్సర్ వస్తున్నదని డాక్టర్లు నిర్ధారిస్తున్నారు.

ఆ తరువాత ఊబకాయం వల్ల 20% మంది, వైరస్ వల్ల 16% మంది, జెనెటిక్ (వంశ పారంపర్యం) వల్ల 15% మంది, పౌష్టికాహార లోపం వల్ల 5 శాతం మంది, శారీరక శ్రమ లోపం వల్ల 5 శాతం మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని డబ్ల్యూహెచ్వో నివేదిక పేర్కొన్నది. రొమ్ము క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్, థైరాయిడ్ క్యాన్సర్లు 50 ఏండ్ల లోపు వారికి చాలా సాధారణమైందని, క్యాన్సర్ పీడుతుల్లో అత్యధిక శాతం మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయం క్యాన్సర్ వస్తుండగా.. పురుషులు నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులేనని పేర్కొన్నది.

### నిమిషానికి 17 మంది మరణం!

- డబ్ల్యూహెచ్వో నివేదిక ప్రకారం క్యాన్సర్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషానికి 17 మంది చనిపోతున్నారు.
- భారత్లో ప్రతి 10 మంది క్యాన్సర్ రోగుల్లో ఏడుగురు మరణిస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో క్యాన్సర్తో చనిపోయే వారి సంఖ్య ముగ్గురు లేదా నలుగురిగా ఉన్నది.
- ఇతర దేశాలతో పోలిస్తే భారత్లో క్యాన్సర్ రోగుల మరణాల రేటు రెట్టింపుగా ఉన్నది.
- భారత్లో ప్రతి 2 వేల మంది క్యాన్సర్ రోగులకు ఒక వైద్యుడు ఉంటే, అమెరికాలో ప్రతి 100 మంది రోగులకు ఒక డాక్టర్ ఉన్నాడు. అంటే మన కంటే అమెరికాలో కాన్సర్ సంబంధిత వైద్యుల సంఖ్య 20 రెట్లు ఎక్కువ.
- ఒక అంచనా ప్రకారం 2025 నాటికి మన దేశంలో 15 లక్షల 70 వేల మంది క్యాన్సర్ రోగులుంటారు.

## కాంగ్రెస్, ఎంఐఎం కొత్త పొత్తులు పొడుస్తాయా

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 11 :**




రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు అన్నది నానుడి.. ఇప్పుడు పరిస్థితి చూస్తుంటే అలానే అనిపిస్తోంది... తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసాయి. సీఎంగా రేవంత్ రెడ్డి, కొత్త మంత్రులు కూడా ప్రమాణాస్వీకారం చేశారు. అసెంబ్లీలో కొత్తగా గెలుపొందిన ఎమ్మెల్యేలు సైతం ప్రమాణస్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్గా ఎంఐఎం పార్టీకి చెందిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ రాజ్భవన్లో గవర్నర్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేసి, అసెంబ్లీలో ఎమ్మెల్యేలతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ ఎమ్మెల్యేలు బహిష్కరించారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసాయి. సీఎంగా రేవంత్ రెడ్డి, కొత్త మంత్రులు కూడా ప్రమాణాస్వీకారం చేశారు. అసెంబ్లీలో కొత్తగా గెలుపొందిన ఎమ్మెల్యేలు సైతం ప్రమాణస్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్గా ఎంఐఎం పార్టీకి చెందిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ రాజ్భవన్లో గవర్నర్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేసి, అసెంబ్లీలో ఎమ్మెల్యేలతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ ఎమ్మెల్యేలు బహిష్కరించారు. పాలిటిక్స్లో శాశ్వత శత్రువులు, మిత్రులు ఎవరూ ఉండరన్నది జగమేరిగిన సత్యం. తాజాగా జరిగిన కీలక పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ ఎంఐఎంల మధ్య పాత పొత్తు కొత్తగా పొడిచిందా..? అనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రొటెం స్పీకర్గా అక్బరుద్దీన్ ఒవైసీని నియమించడంతోఆ పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ నింపింది. మొన్నటి ఎన్నికల్లో నువ్వా.. నేనా..? అన్నట్టూ ఇరు పార్టీల నేతల మధ్య మాటల తూటాలు పేలాయి. పాతబస్తీ సెంట్రిక్గా రాజకీయాలు వ్యూహ, ప్రతి వ్యూహాలతో పీక్స్ చేరాయి. ఎలాగైనా కాంగ్రెస్ను దెబ్బకొట్టాలని కొన్ని స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టిందన్న ఆరోపణలు వినిపించాయి. ఫలితాలు కూడా అదే తీరుగా రావడం గమనార్హం. ఇంకో కోణంలో బీజేపీకి .. ఎంఐఎం బీ టీమ్ అంటూ సోషల్ మీడియలో వార్తలు వైరల్గా మారాయి. ఈ వార్తలను ఖండించిన అసదుద్దీన్ వీటిపై వివరణ ఇచ్చుకోవల్సి వచ్చింది.. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్లలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తోందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసినా.. రిజల్ట్స్ మాత్రం భిన్నంగా వచ్చాయి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఎంఐఎం పోటీ చేసిందన్న ఆరోపణలు వినిపించాయి. కాంగ్రెస్ ను టార్గెట్ చేస్తే ఒక విధంగా అది బీజేపీకి ప్లస్ అవుతుందని ఊహించిన ఆ పార్టీ సీనియర్లు కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుంటే బెటరంటూ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్కు బహిరంగ మద్దతు ప్రకటించిన ఎంఐఎం, తాజాగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రొటెం స్పీకర్గా ఎంఐఎం అక్బరుద్దీన్ ఒవైసీని నియమించడంతో.. కొత్త పొత్తులకు క్లూ కావొచ్చంటూ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలోనూ కాంగ్రెస్ తో దోస్తీచేయడంతో ఈ అనుమానాలు మరింత బలపడుతున్నాయిఇదే నిజం అయితే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇరు పార్టీలు కలిసి పోటీ చేస్తే ఒకటి రెండు సీట్లు ఎంఐఎంకు పోగా.. మిగిలిన సీట్లలో ముస్లిం ఓట్లతో ఎక్కువ స్థానాలు గెలుచుకోవచ్చని అభిప్రాయంలో ఉంది కాంగ్రెస్. పొత్తు కుదిరితే కేంద్రంలో ఒకవేళ ఇండియా కూటమి అధికారంలోకి రాకున్నా.! తెలంగాణలో అధికారపార్టీతో పాలన కొనసాగించవచ్చని ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.. ఏది ఏమైనా పదేళ్ల నుంచి బీఆర్ఎస్తో స్నేహం చేసిన ఎంఐఎం ఆ పార్టీతోనే కొనసాగుతుందా? లేక ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీవైపు ఉంటుందా? వేరే పరిణామాలు ఏమైనా ఉంటాయా అనేది ఇంట్రెస్టింగ్గా మారింది. వీటిపై క్లారిటీ రావాలంటే ఇంకొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే...

## సర్కారు మారింది.. మరి గ్రూప్ 2 ఉంటుందా

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 11 :**

తెలంగాణలో 'గ్రూప్2' పరీక్ష నిర్వహణపై స్పష్టత కరువైంది. ఇప్పటికే పలుసార్లు వాయిదాపడుతూ వస్తున్న గ్రూప్2 పరీక్ష మరోసారి వాయిదాపడే అవకాశం కూడా లేకపోలేదు. దీంతో అభ్యర్థుల్లో షెడ్యూలు ప్రకారం పరీక్ష జరుగుతుందా? లేదా మరోసారి వాయిదా పడుతుందా? అనే సందిగ్ధం నెలకొంది. అయితే ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిన గ్రూప్2 పరీక్షను 2024జనవరిలో నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం నిర్వహించేందుకు టీఎస్పీఎస్సీ కార్యాచరణ మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.గ్రూప్2లో 783 పోస్టులతో టీఎస్పీఎస్సీ గతేడాది ఉద్యోగ ప్రకటన జారీ చేసింది. జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16 వరకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. ఈ పోస్టులకు రాష్ట్రవ్యాప్తంగా 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గ్రూప్2 పోస్టులకు సంబంధించి ఆగస్టు 29, 30 తేదీల్లో పరీక్ష నిర్వహించాలని టీఎస్పీఎస్సీ షెడ్యూలు విడుదల చేసింది. అయితే గ్రూప్1, గ్రూప్4 పరీక్షలు, గురుకుల నియామక పరీక్షలతో పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యేందుకు సమయం లేనందున గ్రూప్2 పరీక్షలు వాయిదా వేయాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు. దీంతో పరీక్షలను నవంబరు 2, 3 తేదీలకు రీషెడ్యూలు చేస్తూ కమిషన్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో నవంబరు 3 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో టీఎస్పీఎస్సీ మరోసారి ఈ పరీక్షలను వాయిదావేసింది. వచ్చేఏడాది జనవరి 6, 7 తేదీల్లో నిర్వహించాలని నిర్ణయించింది. ప్రస్తుతం కమిషన్ గ్రూప్2 పరీక్షలు నిర్వహించేందుకు పరిపాలన పరమైన ఏర్పాట్లు చేస్తోంది. పరీక్ష కేంద్రాలు గుర్తించేందుకు వీలుగా జిల్లా కలెక్టర్లకు లేఖలు రాసింది. అయితే ప్రకటించిన షెడ్యూలు ప్రకారం పరీక్షల నిర్వహణకు నెలరోజుల సమయం కూడా లేకపోడంతో గ్రూప్2 పరీక్ష నిర్వహణపై అస్పష్టత నెలకొంది. మరోవైపు గ్రూప్1, గ్రూప్2తో పాటు ఇతర నియామక పరీక్షల తాజా పరిస్థితిపై ఇప్పటికే వివరాలు తీసుకున్న ప్రభుత్వం త్వరలో సమీక్ష నిర్వహించనుంది. ఈ సమీక్షలో గ్రూప్2 పరీక్ష నిర్వహణపై స్పష్టత వచ్చే అవకాశముంది.గ్రూప్2 నోటిఫికేషన్ ద్వారా మున్సిపల్ కమిషనర్, ఏసీటీవో, తహసిల్దార్, సబ్‌రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, మండల పంచాయతీ అధికారి, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## దేశంలో మరోసారి పెరిగిన కొవిడ్ కేసులు

పెద్ద సంఖ్యలో కేసులు పెరుగుదల కనిపించింది. ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా 166 కొత్త కేసులు వెలుగుచూశాయి. చాలా రోజుల తర్వాత ఈ స్థాయిలో కేసులు నమోదు కావడం ఇదే తొలిసారి కావడంతో అంతా ఆందోళనకు గురవుతున్నారు.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. భారత్లో ఆదివారం 166 కొవిడ్ (Covid 19) కొత్త కేసులు వెలుగు చూశాయి. అందులో అత్యధికంగా కేరళలోనే నమోదు కావడం గమనార్హం. తాజా కేసులతో కలిసి దేశంలో మొత్తంగా 895 కేసులు యాక్టివ్గా ఉన్నాయి. ప్రస్తుతం చలికాలం కావడంతో ఇన్ఫ్లుయెంజా వంటి వైరస్ల కారణంగా కొవిడ్ కేసుల్లో పెరుగుదల కనిపిస్తోందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కొవిడ్ కేసుల పెరుగుదలతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. చలికాలంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తోంది.వైరస్ వ్యాప్తి ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ 4.44 కోట్ల మంది ఈ మహమ్మారి బారిన పడ్డారు. అందులో 5,33,306 మంది వైరస్తో పోరాడి ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. ఇక ఇప్పటి వరకూ కేంద్రం 220.67 కోట్ల కరోనా వైరస్ వ్యాక్సిన్ డోసులు పంపిణీ చేసింది.

## ఐటీ దాడుల్లో పట్టుబడిన రూ.351 కోట్ల నగదు

351 కోట్ల రూపాయలని అధికారులు ప్రకటించారు. ఐటీయే కాదు, ఏ ఇతర దర్యాప్తు సంస్థలు కూడా ఏకదాడిలో ఇంత పెద్దమొత్తంలో అక్రమ సొమ్మును స్వాధీనం చేసుకోవడం దేశంలో ఇదే ప్రథమమని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఆయా సంస్థల్లో దాడులు కొనసాగుతున్నాయని చెప్పారు. మరోవైపు పట్టుబడిన మొత్తం ధనాన్ని అధికారులు ఒకే బ్యాంక్లో డిపాజిట్ చేయనున్నారు.దాడుల్లో ఇప్పటి వరకూ పట్టుబడిన ఈ మొత్తం సొమ్మును బలంగీర్లోని ఎస్బీఐ ప్రధాన శాఖలో డిపాజిట్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు ఎస్బీఐ రీజినల్ మేనేజర్ భగత్ బెహరా మాట్లాడుతూ.. తమకు మొత్తం 176 బ్యాగులు అందినట్లు చెప్పారు. ఇప్పటివరకూ 140 బ్యాగుల్లోని మొత్తాన్ని లెక్కించినట్టు చెప్పారు. మిగిలిన బ్యాగుల్లోని నగదును నేడు లెక్కించనున్నట్లు వివరించారు. మొత్తం మూడు బ్యాంకులకు సంబంధించిన అధికారులు ఈ కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొంటున్నారని చెప్పారు. సుమారు 40 లెక్కింపు యంత్రాలను తీసుకొచ్చినట్లు తెలిపారు. అందులో 25 మెషీన్లను వినియోగిస్తున్నామని.. మరో 15 బ్యాకప్గా ఉంచినట్టు ఆయన వివరించారు.

### రికార్డు స్థాయిలో..

గతంలో 2019లో కాన్పూర్ కేంద్రంగా ఉన్న ఒక వ్యాపార సంస్థపై జీఎస్టీ ఇంటెలిజెన్స్ అధికారులు దాడి చేసి 257 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు దేశంలో అదే పెద్ద మొత్తం. అలాగే తమిళనాడులో ఒక నిర్మాణ సంస్థపై ఐటీ అధికారులు 2018లో దాడి చేసి రూ.153 కోట్లను పట్టుకున్నారు. ఈ రికార్డులన్నీ ఒడిశా ఐటీ దాడితో తుడిచిపెట్టుకుపోయాయి.కాగా ఈ నెల 6న ప్రారంభమైన ఐటీ దాడులు ప్రధానంగా బల్దేయో సాహు ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్కు అనుబంధంగా ఉన్న బౌద్ధ్ డిస్టిలరీ ప్రైవేట్ లిమిటెడ్ (బీడీపీఎల్) పై కొనసాగాయి. కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహూకు చెందిన రాంచి, ఇతర ప్రదేశాల్లోని సంస్థలపై కూడా దాడులు జరిగాయి. అయితే వాటి నుంచి ఎంత నగదు, ఏంఏం పత్రాలు స్వాధీనం చేసుకున్నారన్న వివరాలను మాత్రం ఐటీ అధికారులు ఇంకా వెల్లడించలేదు.

# మాజీ ముఖ్యమంత్రిని పరామర్శించిన నాయకులు

జయభేరి, కాప్రా :
సోమాజీ గూడ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని పరామర్శించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి. అదే సమయంలో యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని పరామర్శించడానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మెగాస్టార్ చిరంజీవిని కలిసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి.









## జనం మెచ్చిన నేత బండారి లక్ష్మారెడ్డి

జయభేరి, ఉప్పల్ :
ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. సైనిక్ పూరి లోని BRS పార్టీ కార్యాలయం లో నూతనంగా ఎన్నికైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, అభిమానులు, ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్దకు భారీగా చేరుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మీ అభిమానం, మీ ప్రేమ ఎల్లవేళలా ఇలాగే ఉండాలన్నారు.





## జీతాలు.. బిల్లులు చెల్లించుకోలేని పరిస్థితి

- ఎక్సైజ్.. పర్యటక శాఖ మంత్రిగా జూపల్లి కృష్ణారావు పదవి బాధ్యతలు స్వీకరణ

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 11:
తొమ్మిది సంవత్సరాల అస్తవ్యస్త పరిపాలనను ఒక్క రాత్రిలో మార్చలేమని దీన్నంతటిని సెట్ చేసేం దుకు మార్గాలను పరిశీలిస్తు న్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రిగా ఆయన ఉదయం బాధ్య తలు స్వీకరిం చారు.సచివాలయంలోని తన ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెండు శాఖల ద్వారా ప్రజలకు మరిన్ని సేవలను అందిస్తానన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్, పర్యాటక శాఖలపై తీసుకున్న విధానపరమైన నిర్ణయాలపై సమీక్షలు చేపట్టి తీసుకురావాల్సిన మార్పులపై అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుం టామన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గత పాలకులు 5 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రం గా మార్చారని ఆరోపిం చారు. ఇంత చేసినా రాష్ట్రం లో ఉద్యోగులకు జీతాలు, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిం చుకోలేని పరిస్థితికి తెచ్చా రన్నారు. వీటన్నింటిని మార్చేందుకు ఉన్నపళంగా నిర్ణయాలు సాధ్యం కాదన్నారు. ఇటీవల టూరిజం శాఖ కార్యాల యంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై లోతుగా దర్యాప్తు చేస్తున్నా మన్నారు.

## ఏపీకి ప్రత్యేక హోదా ప్యాకేజీపై కేంద్రం మళ్లీ మొండిచేయి

జయభేరి, న్యూఢిల్లీ డిసెంబర్ 11
ఏపీకి ప్రత్యేక హోదా, ప్యాకేజీపై కేంద్రం మళ్లీ మొండిచేయి ఇచ్చింది. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరిని లోక్సభలో కొంతమంది టీడీపీ, వైసీపీ ఎంపీలు కలిసి ఏపీకి రావాల్సిన ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీపై ప్రశ్నించగా ఆయన దాటవేసినట్లు తెలుస్తోంది. అయితే ఏపీతో పాటు మహారాష్ట్ర ఎంపీలు కూడా పంకజ్ చౌదరిని కలిసినట్లు సమాచారం. గత ఐదేళ్లలో ఏ రాష్ట్రానికీ ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదని ఆయన తోసిపుచ్చారు.కాగా.. కోవిడ్ 19 దృష్ట్యా మూలధన వ్యయంలో పలు రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించే పథకాన్ని మాత్రం కేంద్రం అమలు చేసింది. ఇందులో భాగంగా 50 ఏళ్లలో తిరిగి చెల్లించేలా వడ్డీ లేని రుణాన్ని సమకూర్చినట్లు తెలుస్తోంది. ఈ స్కీమ్ కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 202021లో రూ. 688 కోట్లు, 2021 22లో 501.79కోట్లు, 202223లో 6105.56కోట్లు కేంద్రం విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రానికి 202021లో రూ. 358 కోట్లు, 2021 22లో 214.14కోట్లు, 202223లో 2500.98 కోట్లు విడుదల చేసింది.

## కానిస్టేబుల్ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం





జయభేరి, డిసెంబర్ 11 :
మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తించే కానిస్టేబుల్ షరీఫ్ గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. కాగా షరీఫ్ మరణించి సంవత్సరం అయిన సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం శామీర్ పేట్ సిఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో జగ్గంగూడ గ్రామంలోని Home For Disable ఆశ్రమం లో సుమారు 240 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. విధి నిర్వహణ లో షరీఫ్ అంకితభావంతో పనిచేసే వారని , ఆయన మరణం విచారకరమని ఈ సందర్భంగా సిఐ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు అనిత, హారిక, శేఖర్, మునీందర్, సిబ్బంది పాల్గొన్నారు.



## నకిలి గ్యారంటీ కార్డులపై పోలీసుల ఆరా..!

- నకిలీ గుర్తింపు కార్డులను ముద్రించి పంపిణీ చేస్తున్న వైనం
- కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి వచ్చిన పలు ఫేక్ కార్డులు
- నకిలీ కార్డుల పంపిణీ పై విచారణ జరుపుతున్నామన్న సిఐ ప్రతాప్ లింగం
- ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే కుట్ర - పి .రఘు







జయభేరి, షాద్ నగర్ :
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆరు గ్యారెంటీల పథకానికి సంబంధించిన నకిలీ కార్డులు కొందరు అక్రమార్కులు మార్కెట్లో విడుదల చేస్తున్నారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఫోటోతో పాటు సోనియా, చేయిగుర్తులను ముద్రించి ఉన్న కార్డులపై 500 రూపాయల సిలిండర్, మహాలక్ష్మి పథకానికి సంబంధించిన 2500, ఉచిత బస్సు ప్రయాణం వంటి విషయాలను ముద్రించి ప్రజలను మభ్యపెడుతున్నారు. ఈ విషయం కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి వచ్చింది. అసలు ప్రభుత్వం ఇలాంటి గ్యారంటీ కార్డులు ఏవి ఇప్పటివరకు ఎవరికీ ఇవ్వలేదని, ప్రభుత్వం అందరికీ గ్యారెంటీ కార్డులు అందజేస్తుందని మార్కెట్లో కొంతమంది దళారీలు ఇలాంటి కార్డులను సృష్టించి ప్రజలకు పంచుతున్నారని, వారి వద్ద 250 రూపాయలు కార్డుకు వసూలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ విషయమై కొందరు స్థానిక పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా సిఐ ప్రతాప్ లింగం వీటిపై దృష్టి సారించారు. కొంతమందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై సిఐ ప్రతాప్ లింగంను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ.. తమ దృష్టికి కూడా ఈ నకిలీ కార్డుల వ్యవహారం వచ్చిందని అయితే దీనిపై విచారణ జరుగుతున్నట్టు చెప్పారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ నాయకుడు పి రఘు మాట్లాడుతూ ఇలాంటి నకిలీ కార్డులను ప్రజలు విశ్వసించవద్దని ప్రభుత్వం నుండి ఏదైనా కార్డులు వస్తే అవి నేరుగా ప్రజలకు అధికారులు లేదా మీ సేవ కేంద్రాల ద్వారా అందుతాయని అంతేతప్ప మధ్య దళారులు ఎవరో కొందరు ఇలాంటి తప్పుడు కార్డులను పంపిణీ చేస్తున్నారని హెచ్చరించారు. ఇలాంటి ప్రయత్నాల వల్ల ప్రభుత్వం అబాసుపాలు చేసేందుకు కొందరు ఆడుతున్న నాటకమని వారిని వెంటనే పట్టుకుని పోలీసులకు అప్పజెప్తామని హెచ్చరించారు. మార్కెట్లో 250 రూపాయలకు దొరుకుతున్న ఇలాంటి కార్డులను ఎవరు నమ్మకూడదని రఘు హెచ్చరించారు.

## పంచాయతీ రాజ్ శాఖపై మంత్రి సీతక్క సమీక్ష

జయభేరి, హైదరాబాద్
తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సోమవారం శాఖ ఉన్నతాధికారులతో సమావేశమై శాఖ యొక్క పని తీరును సమీక్షించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, శాఖ స్పెషల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ శెట్టి, ఇంజనీర్ ఇన్ చీఫ్ సంజీవ రావ్ , స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయా విభాగాల వారీగా కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్యంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, PMKSY వాటర్ షెడ్స్, రూర్బన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్, ఈ.జి.ఎమ్.ఎమ్ (EGMM), 15వ ఆర్థిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ గురించి, గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య నిర్వహణ, పౌరులకు గ్రామములోనే వివిధ రకాల సేవలను ఈపంచాయతీ ద్వారా అందించడం, గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు నిర్వహించే వివిధ రకాల కార్యక్రమల గురించి, సెర్ప్ మహిళా సంఘాలు, సెర్ప్ బ్యాంక్ లింకేజ్, వికలాంగుల సదరం సర్టిఫికేట్ జారీ, అన్ని రకాల పెన్షన్ లు, మహిళా రైతు ఉత్పత్తిదారుల (FPO) ల సంఘాల కార్యక్రమాలు, స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘాల పారదర్శకమైన పద్ధతిలో ఋణాల మంజూరీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో చేపట్టే వివిధ రకాల రోడ్లు వేయు కార్యక్రమాల గురించి వివరంగా తెలిసుకున్నారు.




## సింగరేణి ఎన్నికలకు అంతా సిద్ధం

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 11 :
సింగరేణిలో ఎన్నికల ప్రక్రియ ఎన్నో మలుపులు తిరిగి, చివరకు ఈనెల 27న సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలకు శ్రీకారం చుట్టారు. సింగరేణిలో మొదటి ధఫాగా రెండు సంవత్సరాల గుర్తింపు సంఘం హోదా ఉండగా, మద్యంతరంలో నాలుగు సంవత్సరాల గుర్తింపు సంఘం హోదా కు అవకాశం ఇచ్చారు. ఇప్పటి వరకు సింగరేణిలో 6 సార్లు గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. సింగరేణిలో 1998 సెప్టెంబర్ నెలలో మొదటి సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి నాడు సింగరేణిలో 1 లక్ష 8వేల, 21 మంది కార్మిక ఓటర్లు ఉన్నారు. 2023 డిసెంబర్ 27న జరుగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కేవలం 39 వేల 500 మంది కార్మిక ఓటర్లు ఉన్నారు. 7 గుర్తింపు ఎన్నికల కాలంలో సింగరేణిలో సూమారు 68వేల 712 మంది కార్మికుల తగ్గి పోయారు.సింగరేణిలో మొట్ట మొదటి సారిగా 1998 సెప్టెంబర్లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగగా 1లక్ష 8వేల 212 మంది కార్మిక ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా నాడు మొదటి సారిగా కార్మికులు ఎఐటియుసి సంఘాన్ని గుర్తింపు సంఘంగా గెలిపించారు. రెండవ సారి 2001 ఫిబ్రవరిలో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగగా నాడు 1లక్ష 3వేల 904 మంది కార్మిక ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండవ సారీ కూడా గుర్తింపు సంఘంగా ఎఐటియుసి గెలుపొందింది. మూడవ సారి 2003 మే నెలలో జరిగిన ఎన్నికల్లో 93 వేల 470 మంది కార్మిక ఓటర్లు ఉన్నారు. మూడవ సారి గుర్తింపు సంఘంగా ఐఎన్టియుసి సంఘంను కార్మికులు గెలిపంచారు. నాలుగవ సారి 2007 సంవత్సరం మే నెలలో సింగరేణి ఎన్నికలు జరుగగా సింగరేణిలో 75వేల 376 మంది కార్మికులు ఉన్నారు. నాలుగవ సారి మళ్లీ ఎఐటియుసి సంఘాన్ని కార్మికులు గెలిపించారు.ఐదవ సారి 2012 జూన్లో సింగరేణి ఎన్నికలు నిర్వహించగా నాడు 63వేల 827 మంది కార్మికులు ఉన్నారు. ఐదవసారి సింగరేణిలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికెఎస్) ను కార్మికులు గెలిపించారు. ఆరవ సారి 2017 అక్టోబర్ నెలలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించగా నాడు సింగరేణిలో 52వేల 217 మంది కార్మికులు ఉన్నారు. ఆరవ సారి కూడా కార్మికులు టిబిజికెఎస్ సంఘాన్ని గుర్తింపు సంఘంగా గెలిపించారు. 2021లో సింగరేణి ఎన్నికలు జరుగాల్సి ఉన్నప్పటికి 2023 వరకు వాయిదా వేస్తు వచ్చారు. సింగరేణిలో 7వ సారి జరిగే గుర్తుంపు సంఘం ఎన్నికల్లో 39వేల 500 మంది కార్మిక ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.ఈనెల 27న జరుగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో 13 సంఘాలు పోటీలో నిలిచే అవకాశాలు ఉన్నాయి. ఈనెల 10 తేదిన సింగరేణిలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఉంది. సింగరేణిలో ప్రస్తుతం ఎఐటియుసి, ఐఎన్టియుసి, హెచ్ఎంఎస్, బిఎంఎస్, సిఐటియు, టిబిజికెఎస్, టిఎన్టియుసి, ఐఎఫ్టియు, ఎఐఎఫ్టియు, సింగరేణి ఐక్య కార్మిక సంఘం, సింగరేణి ఉద్యోగుల సంఘం, ఎస్సి ,ఎస్టి ఎంప్లాయిస్ సంఘం, ఎలక్ట్రిషన్ హెల్పర్ అసోసియేషన్ సంఘంలు సింగరేణి ఎన్నికల్లో పోటీలో ఉండనున్నట్లు తెలుస్తోంది.సింగరేణిలో ఈనెల 27న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగనున్న నేపద్యంలో 13 సంఘాలు పోటీలో ఉండబోతున్న నేపద్యంలో అన్ని సంఘాలు ఒంటరి పోరుకు సిద్దం అవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఎఐటియుసి, ఐఎన్టియుసి సంఘాలు కలసి సింగరేణిలో పోటీ చేస్తాయా అనే ఊహాగానాలు వెలువడుతున్న నేపద్యంలో పట్టు విడుపు ఎవరు వీడడం లేదనే వాదనలు వినవస్తున్నాయి, నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రేస్, సిపిఐ పొత్తుల కలయిలో పోటీ చేయగా, సింగరేణిలో కూడా కలుస్తారా అనే సందేహాలు వ్యక్తం అవుచున్నాయి. కాగా ఎఐటియుసి నాయకులు మాత్రం పొత్తు ఉండక పోవచ్చనే సంకేతాలు తెలియ జేస్తున్నారు. ఐఎన్టియుసి పొత్తులో సగం అడుగుతుందనే విషయం సమచార వర్గాల ద్వారా తెలుస్తోంది. కాని ఎఐటియుసి మాత్రం సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. ఏది ఏమైన ఈనె 27 ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్నికలు, అనంతరం ఫలితాలు ఉండడంతో కార్మిక వర్గాల్లో కాస్తా ఉత్కంఠ నెలకొంది.

# జయభేరి సినిమా





## పద్దెనిమిదేళ్ల విరామం తర్వాత

త్రిష అందంగా ఉంటుంది. తెరపై ఆమె యాటిట్యూడ్ మళ్లీ మళ్లీ చూడాలనిపించేలా ఉంటుంది. ఆ నవ్వు విప్పారిన పొద్దుతిరుగుడుపువ్వులా ఉంటుంది. మొన్నామధ్య వచ్చిన మణిరత్నం 'పొన్నియన్ సెల్వన్'లో చాలామంది హీరోయిన్లున్నా, అందంలో అందరికంటే ఒకమార్కు ఎక్కువ త్రిషకే పడిందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. అందుకే.. నేటికీ పెద్దపెద్ద సినిమాలు ఈ అందాన్నే వరిస్తున్నాయి. ఇటీవలే తమిళ విజయ్‌కి జోడీగా ఆమె నటించిన 'లియో' సినిమా విడుదలై మంచి వసూళ్లే రాబట్టింది. త్వరలో మరో భారీ సినిమాలో నటించనుంది త్రిష. అది కూడా తెలుగు సినిమా. అందునా మెగాస్టార్ సినిమా. అవును.. చిరంజీవి హీరోగా మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'లో త్రిష ప్రధాన కథానాయికగా ఎంపికైంది. అనుష్క, నయనతార, ఐశ్వర్యరాయ్ ఇలా చాలామంది హీరోయిన్ల పేర్లు ఈ పాత్ర విషయంలో వినిపించాయి. చివరకు త్రిష ఖరారైంది. 18ఏళ్ల క్రితం చిరంజీవితో 'స్టాలిన్' సినిమాలో నటించింది త్రిష. మళ్లీ ఇన్నాళ్లకు మెగాస్టార్‌తో జతకట్టనుంది. మెగా అభిమానులకు ఇది నిజంగా శుభవార్తే.

### సొంత నిర్మాణ సంస్థ ప్రారంభించిన సమంత..

## ప్రొడక్షన్ హౌస్ పేరేంటంటే..?

తెలుగు సినీ ఇండస్ట్రీలో హీరోయిన్ సమంత గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే ఆమె గత కొంతకాలంగా మయోసైటిస్‌తో ఇబ్బంది పడటం వల్ల సినిమాలకు తాత్కాలిక బ్రేక్ ఇచ్చింది. ప్రస్తుతం తన ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునే క్రమంలో సినిమాలకు దూరంగా ఉంటూ రెస్ట్ తీసుకుంటుంది. తన ట్రీట్ మెంట్ లో భాగంగా కొద్దిరోజుల క్రితం భూటాన్‌లో ఆయుర్వేద చికిత్సను కూడా తీసుకుంది. ఇదిలా ఉంటే.. సమంత తాజాగా సినీ నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టింది. ఈ విషయాన్ని సామ్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పేరిట సామ్ తన సొంత ప్రొడక్షన్ హౌస్ ని ప్రారంభించింది. తనకు ఎంతో ఇష్టమైన ఇంగ్లీష్ పాప్ సాంగ్ 'బ్రౌన్ గర్ల్ ఇన్ ది రింగ్' స్ఫూర్తితో ప్రొడక్షన్ హౌస్‌కి ఈ పేరు పెట్టినట్లు సామ్ వెల్లడించారు. ఇక ఈ ప్రొడక్షన్ సంస్థ ద్వారా కొత్త తరం ఆలోచలను, కంటెంట్‌ను ప్రోత్సహిస్తానని తెలిపింది. అర్థవంతమైన, ప్రామాణికమైన యూనివర్సల్ కథలను తెరకెక్కిస్తానని.. సమాజంలోని సంక్లిష్టతలు, బలాలను ప్రజలకు తెలియజేసే విధంగా తమ సినిమాలు ఉంటాయని సామ్ తెలిపింది. సమంత చివరగా విజయ్ దేవరకొండతో 'ఖుషి' సినిమాలో నటించింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించగా.. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. మరోవైపు.. సమంత ప్రధాన పాత్రలో నటించిన 'సిటడెల్' వెబ్‌సిరీస్ కూడా త్వరలోనే స్ట్రీమింగ్‌కు సిద్ధమవుతోంది.



## 'ఆలంబన'ను థియేటర్‌లోనే చూడాలి

సీనియర్ దర్శకుడు ఏ.కోదండరామిరెడ్డి తనయుడు వైభవ్ హీరోగా నటించిన చిత్రం 'ఆలంబన'. పార్వతి నాయర్ కథానాయిక. పారి కె.విజయ్ దర్శకుడు. కోటపాడి జె.రాజేశ్ సమర్పణలో కేజేఆర్ స్టూడియోస్, కౌస్తుభ్ ఎంటైర్టైన్‌మెంట్ సంస్థలు కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ నెల 15న తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమా విడుదల కానున్న సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ చిత్రం ట్రైలర్‌ని విడుదల చేశారు. 'ఇది థియేటర్ సినిమా. థియేటర్‌లో చూస్తేనే ఆ విజువల్ బ్యూటీ తెలుస్తుంది. యువతరానికి కావాల్సిన అన్ని అంశాలూ ఈ సినిమాలో ఉంటాయి.' అని వైభవ్ చెప్పారు. సాంకేతికంగా ఈ సినిమా అద్భుతంగా ఉంటుందని, కథే ఈచిత్రానికి ప్రధాన బలమని, యూనివర్సల్ కాన్సెప్ట్ తీసుకుని ఈ సినిమా చేశానని దర్శకుడు చెప్పారు. ఫాంటసీ సినిమాలంటే చాలా ఇష్టమని, ఈ సినిమాలో తన పాత్ర కొత్తగా ఉంటుందని పార్వతీ నాయర్ అన్నారు. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా ఈ 15న చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.



## వైమానిక వీరుని కథ

వైమానిక వీరుల పరాక్రమాలను, విధి నిర్వహణలో వారు ఎదుర్కొన్న సవాళ్లను ఆవిష్కరిస్తూ తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆపరేషన్ వాలైంటైన్'. తెలుగు, హిందీ భాషల్లో రూపొందిస్తున్న ఈ చిత్రానికి శక్తిప్రతాప్ సింగ్ దర్శకుడు. మానుషి చిల్లార్ కథానాయిక. సందీప్ ముద్దా నిర్మాత. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 16న విడుదల చేయబోతున్నారు. త్వరలో టీజర్ రిలీజ్ కానుంది. దర్శకుడు మాట్లాడుతూ ' ఈ సినిమాలో వరుణ్‌తేజ్ ఎయిర్ పైలట్‌గా కనిపిస్తాడు. రాడార్ ఆఫీసర్ పాత్రలో కథానాయిక మానుషి చిల్లార్ నటిస్తున్నది. ఎయిర్‌ఫోర్స్ నేపథ్యంలో వస్తున్న తొలి తెలుగు చిత్రమిది. దేశం ఎదుర్కొన్న అతిపెద్ద వైమానిక దాడుల నేపథ్యంలో యదార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమాను తెరకెక్కించాం. దేశభక్తి ప్రధానంగా ఆకట్టుకుంటుంది. 'మేజర్' వంటి విజయం తర్వాత సోనీ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం తప్పకుండా ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంటుందనే నమ్మకం ఉంది' అని చిత్రబృందం పేర్కొంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com